GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 06-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు

- మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు,
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో

# నకిలీ విత్తనాల మాఫియాకు పోలీసుల హెచ్చరిక

- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో అక్రమ విక్రయాలపై కఠిన నిఘా
- రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ : ఎస్పీ సంకీర్త్
- అనుమానాస్పద విక్రయాలపై వెంటనే ఫిర్యాదు చేయాలి : జిల్లా ఎస్పీ

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

భూపాలపల్లి జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ ఎస్సై రమేష్, ఆర్ఎస్ఐ రాజేష్‌తో పాటు పోలీసు

2లో





# నిజాయితీ, నిబద్ధత కలిగిన నిస్వార్థ నాయకుడు స్వర్గీయ జి. ఎల్లన్న

- తెల్లాపూర్ 'జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్'లో ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన హరీశ్ రావు
- పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి
- ఎల్లన్న వర్ధంతి నాటికి 12 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 05: కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ జి. ఎల్లన్న 85వ జయంతి ఉత్సవాలు తెల్లాపూర్‌లోని జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై, ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఎల్లన్న కుమారుడు విజయ్ ప్రతాప్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎల్లన్న కేవలం ఒక కార్మిక నాయకుడిగానే కాకుండా, చివరి శ్వాస వరకు

2లో



# మోకిలలో డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ తనిఖీలు






- వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ శ్రీనివాస్ రెడ్డి
- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: మోకిల పోలీసులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని వాహనదారులకు పోలీసులు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. మోకిల సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**మోకిల ప్రధాన కూడలిలో తనిఖీలు**

మోకిల ప్రధాన రహదారిపై రాత్రి 7 గంటల సమయంలో వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను గుర్తించి వారికి సీఐ శ్రీనివాస్ రెడ్డి స్వయంగా సూచనలు, సలహాలు అందించారు.

**రోడ్డు భద్రతపై అవగాహన**

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, హెల్మెట్ ప్రాణ రక్షక కవచం లాంటిదని వాహనదారులకు వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

**యువతకు ప్రత్యేక సూచనలు**

ముఖ్యంగా యువత డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని, అతివేగం ప్రాణాలకు ముప్పు అని సీఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, జరిమానాలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

**ఎస్ఐల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో మోకిల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. హెల్మెట్ లేని వారికి హెల్మెట్ ఆవశ్యకతను వివరించి, తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నిజాయితీ, నిబద్ధత కలిగిన నిస్వార్థ నాయకుడు స్వర్గీయ జి. ఎల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిన గొప్ప తెలంగాణ ఉద్యమ యోధుడని కొనియాడారు. బీహెచ్ఈఎల్ ప్రాంతంలో ఎల్లన్న పేరు తెలియని వారు, ఆయన సేవలు అందుకోని వారు ఎవరూ లేరన్నారు. ఒక సాధారణ కార్మికుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, బీహెచ్ఈఎల్ ఐఎన్టీయూసీ అధ్యక్షుడిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మరియు జాతీయ స్థాయి ఉపాధ్యక్షుడిగా ఎదిగి కార్మికుల మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఆనాడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, బాగా రెడ్డి, మల్లికార్జున్ వంటి పెద్దల సహకారంతో పోరాడి కార్మికుల కోసం ఎంఐజీ-2 కాలనీని సాధించిన అపర భగీరథుడు ఎల్లన్న అని అన్నారు. ఉత్తర భారతదేశం నుండి వస్తున్న వారికోసం ఇక్కడి స్థానిక రిజర్వేషన్లు తొలగించినప్పుడు, నా ప్రాణం పోయినా సరే.. భూములు కోల్పోయిన తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలి అని సీఐఎస్ఎఫ్ యాజమాన్యంతో నిలబడి కొట్లాడిన గొప్ప స్థానిక పక్షపాతి ఎల్లన్న అని హరీశ్ రావు అన్నారు. 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో డీసీఎం వ్యాన్ నుండి దూకి రెండు కాళ్లు విరిగినా, ఆసుపత్రి మంచంపై నుంచే 'జై తెలంగాణ' అని నినదించిన పోరాట పటిమ ఆయనదన్నారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పిలుపునివ్వగానే అండగా నిలిచి గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ వాణిని బలంగా వినిపించారని గుర్తుచేశారు. తన ఆరోగ్యం, కుటుంబం గురించి కాకుండా నిరంతరం కార్మికులు, తెలంగాణ రాష్ట్రం కోసమే ఆలోచించిన నిస్వార్థ నాయకుడు కాబట్టే, ఈరోజు పార్టీలకు అతీతంగా అందరూ ఆయనను గుండెల్లో పెట్టుకున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. తెల్లాపూర్‌లోని ఈ కాలనీ ఫైనల్ లేఅవుట్ సమస్య వచ్చినప్పుడు ఎల్లన్న, మహిపాల్ రెడ్డి, సోమిరెడ్డి తన వద్దకు వచ్చారని.. నాటి సీఎం కేసీఆర్ గారితో రాత్రి 10 గంటలకు ఫోన్ లో మాట్లాడి కేవలం గంట వ్యవధిలో ఆర్డర్స్ తెప్పించి 'జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్' ఏర్పాటుకు అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం ఆవిష్కరించిన విగ్రహం ఎల్లన్న స్థాయికి తగినట్లుగా లేదని అభిప్రాయపడిన హరీశ్ రావు ఆయన ధోతీ కట్టుకొని, పంచెకట్టుతో సగర్వంగా నిలబడేలా 12 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు. రాబోయే రెండు నెలల్లో రానున్న ఎల్లన్న గారి వర్ధంతి నాటికల్లా ఎల్ఐజీ సర్కిల్‌లో గానీ, తగిన స్థలంలో గానీ ఈ 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించే బాధ్యతను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారికి అప్పగిస్తున్నట్లు హరీశ్ రావు ప్రకటించారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా బీహెచ్ఈఎల్ ఉన్నంత కాలం ఎల్లన్న పేరు కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని నివాళులర్పించారు.



# చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు

**యాదాద్రి జిల్లా, జూన్ 5,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వంలో హైదరాబాద్ హైటెక్స్ హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి ' థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శన, విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్ ,గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని చేనేత కుటుంబాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని, హైదరాబాద్ నగర ప్రజలు, చేనేత ప్రియులు జూన్ 5 నుండి జూన్ 7 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చైర్మన్ వెంకరమణ ,పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం ప్రజాప్రతినిధులు, చేనేత జౌళి శాఖ , ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల మాఫియాకు పోలీసుల హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది జిల్లాలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యంగా దీ+-3 వంటి నిషేధిత పత్తి విత్తనాల విక్రయం పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుని రెండేళ్ల వరకు జైలుకు పంపించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు జిల్లాలోని ప్రతి మండలంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులు కేవలం అధికారిక లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ పూర్తి కార్యవర్గం నియామకం




**ఆత్మకూరు(ఎం),జూన్5/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ పూర్తి కార్యవర్గాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రకటించారు.అధ్యక్షులుగా కందడి అనంతరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్గా ముద్దసాని సిద్దయ్య గౌడ్,ఉపాధ్యక్షులుగా సోలిపురం మల్లారెడ్డి,మర్యాల వెంకటేశ్వర్లు, పరకాల అంజయ్య. ప్రధాన కార్యదర్శిగా జన్నాయికోడె నగేష్.కార్యదర్శిగా మాలి శంకర్ రెడ్డి.కోశాధికారిగా జామ యాదయ్య.కార్యవర్గ సభ్యులుగా దయ్యాల రాజు,గనగాని శ్రీనివాస్,కప్పె శ్రీశైలం,దేవి రెడ్డి శంకర్ రెడ్డి,ఎర్ర విఠల్ రెడ్డి,బండ నర్సయ్య,కొంగరీ రామచంద్రయ్యలను జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ప్రకటించారు. బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపిన నియమాకమైన సభ్యులు.

# మండల వనరుల కేంద్రంలో పాఠ్యపుస్తకాలు మరియు నోట్ పుస్తకాలు పంపిణీ




**ఆత్మకూరు(ఎం),జూన్5/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల వనరుల కేంద్రంలో 2026-27 విద్యా సంవత్సరమునకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలను పాఠశాల వారిగా పంపిణీనీ స్థానిక మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి ప్రారంభించారు. ఇట్టి పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలను పాఠశాల ప్రారంభం రోజున (తేదీ:12/06/2026) విద్యార్థులకు అందజేయాలని ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారి కోరారు.

# ఆరోగ్య కేంద్రాల్లో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలి

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. అనిత**

**పోస్టర్లు,కరపత్రాల విడుదల.. సిబ్బందితో ప్రతిజ్ఞ**




**మంచిర్యాల జూన్ 5 (క్రైమ్ మిర్రర్):**జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల్లో వర్షాలు పడిన వెంటనే పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత ఆదేశించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన బ్యానర్లు, కరపత్రాలను ఆమె విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ప్రతిచోటా పచ్చదనం, పరిశుభ్రతను పాటించాలని, మొక్కల పెంపకం ద్వారానే ప్రకృతిని కాపాడుకుంటూ వచ్చే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు.అనవసర ప్రయాణాలను తగ్గించుకోవడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని, దగ్గర్లో ఉండే పనుల కోసం నడకను అలవాటు చేసుకోవాలని డీఎంహెచ్ఓ సూచించారు. ఆరోగ్యానికి,పర్యావరణానికి హాని కలిగించే ప్యాకెట్ ఫుడ్, జంక్ ఫుడ్,మైదా,కూల్ డ్రింకులకు దూరంగా ఉండాలన్నారు."ఈ భూమి మనకు ఆస్తి కాదు.. మన పిల్లలు మనపై పెట్టుకున్న నమ్మకం.ఈ రోజు మనం నాటే ఒక్క మొక్క, రేపటి తరానికి ఊపిరి పోసినట్లవుతుంది" అని పేర్కొన్నారు.మానవ ఆరోగ్యంలో పర్యావరణం కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతతో పాటు నడక, యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అసంక్రమణ వ్యాధుల కోఆర్డినేటర్ కాకిరాల వెంకటేశ్వర్లు,లక్ష్మణస్వామి, శ్రీనివాస్, ఆర్ఎస్ పద్మ, వసుమతి,రవికిరణ్, సురేందర్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయణంలో పర్యావరణ పరిరక్షణ



**ఆత్మకూరు(ఎం),జూన్ 5/క్రైమ్ మిర్రర్:** రామాయణంలో పర్యవరణ పరిరక్షణ.రామాయణం అనగానే మనకు గుర్తొచ్చేది ధర్మం, సత్యం, రాముని ఆదర్శ పాలన. కానీ, ఆ మహాకావ్యంలో అంతర్లీనంగా ఉన్న మరో గొప్ప అంశం పర్యావరణ స్పృహ. వాల్మీకి మహర్షి అడవిలో ఉన్నప్పుడు, ఒక వేటగాడు క్రౌంచ పక్షి జంటలో ఒకదానిని వధించడం, మరో పక్షి వేదనను చూసి అశ్రునయనాలతో తొలి శ్లోకం పలికారు.అంటే రామాయణ రచనకు కారకుడైన వాల్మీకి మహర్షికి జీవకారుణ్యంతో పాటు పర్యావరణం పట్ల కరుణ ఉంది. నేడు మనం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్ సమస్యలకు పరిష్కారం రామాయణ కాలపు జీవనశైలిలో కనిపిస్తుంది. వాల్మీకి మహర్షి రామాయణాన్ని అడవులలో, నదీ తీరాలలో, ప్రకృతి ఒడిలోనే రచించారు. ప్రకృతిని కేవలం ఒక వస్తువుగా కాకుండా, ప్రాణం ఉన్న ఒక శక్తిగా చూడాలని రామాయణం మనకు నేర్పిస్తుంది." శ్రీరాముడు 14 ఏళ్ల వనవాసాన్ని ఒక కష్టంగా భావించలేదు. ఆయన అడవిలోని ప్రతి చెట్టును, ప్రతి నదిని గౌరవించారు.రాముడు వనవాస సమయంలో పంచవటి ప్రాంతాన్ని ఎన్నుకున్నారు. ఈ ప్రాంతాలను రాముడు ఎంచుకోవడానికి కారణం అక్కడ ఉన్న పుష్కలమైన నీటి వనరులు, పచ్చదనం. 'పంచవటి' అంటే ఐదు పవిత్ర వృక్షాలైన మర్రి, జువ్వి, రావి, అశోక, బిల్వ సమూహం. ఇవి గాలిని శుద్ధి చేయడమే కాకుండా భూగర్భ జలాలను పెంచుతాయి. ఇది జీవ వైవిధ్యానికి ప్రతీక. సీతమ్మ వారు అడవిలోని మొక్కలను తన పిల్లల్లా భావించి నీళ్లు పోసేవారని, అవి వాడిపోతే ఆమె బాధపడేవారని వాల్మీకి వర్ణించారు. అంటే, నాటి కాలంలోనే చెట్ల పట్ల అంతటి మమకారం ఉండేది. రామాయణంలో కేవలం మనుషులు మాత్రమే కాదు, జంతువులు కూడా కీలక పాత్ర పోషించాయి. హనుమంతుడు, జాంబవంతుడు, జటాయువు వంటి పాత్రలు మనిషికి, ప్రకృతికి (జంతువులకు) మధ్య ఉండాల్సిన విడదీయరాని బంధాన్ని సూచిస్తాయి. హనుమంతుడు లక్ష్మణుని ప్రాణాలు కాపాడటానికి 'సంజీవిని'ని తెచ్చిన ఘట్టం మనకు ఏం చెబుతుంది? అడవుల్లో మానవాళికి అవసరమైన అద్భుతమైన ఔషధ సంపద దాగి ఉందని, దానిని మనం రక్షించుకోవాలని హెచ్చరిస్తుంది.గంగ, గోదావరి, సరయూ నదులను రాముడు దేవతలుగా ఆరాధించారు. నదులను కలుషితం చేయడం ప్రకృతి మాతను అవమానించడమే అని రామాయణం స్పష్టం చేస్తోంది. అలా నదులను మాతృమూర్తులుగా గౌరవించడం ద్వారా జల సంరక్షణ సందేశాన్ని రామాయణం ప్రపంచానికి చాటింది. "అయోధ్య రాజ్య పాలనలో (రామరాజ్యం) వానలు సమృద్ధిగా కురిసేవని, చెట్లు ఎప్పుడూ పండ్లతో ఉండేవని చెబుతారు. దానికి కారణం ప్రజలు ప్రకృతిని ప్రేమించడం. "నేడు మనం గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటి సమస్యలతో పోరాడుతున్నాం. 'వృక్షో రక్షితి రక్షితః' - అంటే మనం చెట్లను కాపాడితే, ఆ చెట్లు మనల్ని కాపాడతాయి. రామాయణం మనకు నేర్పిన ఈ పర్యావరణ ధర్మాన్ని మనం పాటిద్దాం. రాముడు ప్రకృతిని ఎంతగా ప్రేమించాడో, మనం కూడా మన వంతుగా ఒక్కొక్క మొక్కను నాటి, ఈ భూమిని పచ్చదనంతో నింపుదాం. ఇదే మనం ఆ మహాకావ్యానికి ఇచ్చే నిజమైన గౌరవం.



## పుల్లాయగూడెంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ఆత్మకూరు(ఎం),జూన్5/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామం శుక్రవారం రోజున ప్రపంచ పర్యావరణం దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవాన్ని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మొక్కలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగ్రాముల రామలింగయ్య యాదవ్,బూత్ అధ్యక్షులు కొప్పుల నర్సిరెడ్డి,బూత్ ప్రధాన కార్యదర్శి భాషా బోయిన లింగయ్య యాదవ్,వార్డ్ మెంబర్ చిరుకూరి సత్తయ్య,సీనియర్ నాయకులు ఉడతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ఆవరణలో బిజెపి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం),జూన్ 5/క్రైమ్ మిర్రర్:** ప్రపంచ పర్యావరణం దినోత్సవం పురస్కరించుకొని - భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు శుక్రవారం రోజు హైస్కూల్ ఆవరణలో మొక్కలను నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బిజెపి నాయకులు పరకాల రాంబాబు,గడ్డం స్వామి, పొన్నగాని సూర్య,బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, బండారు సాయి,హై స్కూల్ అటెండర్ ఎండీ యూసుఫ్,ఎండి ముజీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిమ్మాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

**పర్యావరణంపైన అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి**




**ఆత్మకూరు(ఎం),జూన్ 5/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పరిసరాలపైన, పర్యావరణంపైన,వివిధ అంశాలపైన అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి శిరీష. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ కోసన లక్ష్మికిష్టయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు మెంబర్లు తుమ్మల మహేందర్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, కోసన మమత, కోసన శైలజ, బట్టు సుగుణమ్మ, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆశావర్కరు రాచమల్ల రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోకపేట ప్రెస్ మీట్ లో క్యామ మల్లేష్ గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తరుముకున్న బీర్ల ఐలయ్య

**మల్లాపురం మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కర్రె చంద్రశేఖర్ కురుమ**



**ఆత్మకూరు(ఎం),జూన్5/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామం కురుమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాజీ కురుమ సంఘం అధ్యక్షులు కర్రె చంద్రశేఖర్ కురుమ మాట్లాడుతూ కోకాపేట ప్రెస్ మీట్లో బీర్ల ఐలయ్య క్యామ మల్లేష్ మాట్లాడిన తీరును చూస్తుంటే గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉందని అన్నారు.కోకాపేటలో ప్రెస్ మీట్ పెట్టే అర్హత బీర్ల ఐలయ్యకు క్యామ మల్లేష్ కు లేదన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కురుమల కోసం ఏ ఒక పథకం గాని రాష్ట్రంలో ఉండే గ్రామాలలో కురుమ సంఘా భవనాలు కానీ ఏ ఒక్కటైనా నిర్మించారా అని అడుగుతున్నాము.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కేసీఆర్ కురుమ కులస్తులను గుర్తించి కురుమలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా ఐదు ఎకరాల స్థలము కేటాయించి కురుమ విద్యార్థుల కోసం కురుమ భవనం ఆత్మగౌరవం కోసం దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని నిర్మించడమే కాకుండా సబ్సిడీ ద్వారా రాష్ట్రంలో కురుమ గొర్రెల కాపరులకు గొర్రెలు పంపిణీ చేశారు.ఆంధ్ర దోపిడీ నారాయణ కాలేజీ విద్య సంస్థలకు లీజుకి ఇవ్వడమే ధ్యేయంగా ఎగ్గే మల్లేశం ముందుండి వారి వెనక బీర్ల ఐలయ్య ,క్యామ మల్లేశం ఉన్నారు. బీర్ల ఐలయ్య బండారు మీద శబదాలు చేయడం అన్ని ఐ వస్తాయి కథలు నటనలు చాలా మంది కురుమలు గమనిస్తున్నారు.క్యామ మల్లేష్ అంటే మంచి వ్యక్తి కురుమ కోసం పని చేస్తున్నారు అని గౌరవం ఉండేది.బీర్ల ఐలయ్యతో తిరుగుతుంటే క్యామ మల్లేష్ పైన గౌరవం పోయిందని కురుమ యువత అనుకుంటున్నారు.బీర్ల ఐలయ్య వెంట తిరుగుతున వారే భజన చేస్తున్నావారే నీ ఎమ్మెల్యే పదవీ పోయిన తరువాత రోజు ఒక ప్రెస్ మీట్ పెట్టి నీ బండారం మొత్తం బయట పెడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ యువ నాయకులు ఒగ్గు ఉపేందర్ కురుమ,కర్రెలింగస్వామి కురుమ,గౌడ శ్రీకాంత్ కురుమ, గవ్వల నవీన్ కురుమ, పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత

**కొయ్యలగూడెం సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్**



**చౌటుప్పల్,జూన్ 5,క్రైమ్ మిర్రర్ :** ప్రకృతిని కాపాడడం మనందరి బాధ్యతని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ అన్నారు.చౌటుప్పల్ మండలం,కొయ్యలగూడెం గ్రామంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే కార్యక్రమంను గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ తమ చేతుల మీద గ్రామంలో మొక్కలు నాటారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణం పై అవగాహన పెంచడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం కార్యాచరణను సమీకరించడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. ప్రజలు పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జ్యోతి, పిల్లలమర్రి సుజాత,మాడూరి నగేష్ ,రచ్చ ఉపేందర్,పిష్క సంజీవ కుమార్,గడ్డం అశోక్, సాయి మురళి, నర్సింహా, సర్వయ్య, శ్రవణ్, గౌతమ్ ప్రసాద్, పావని,సునీత, వరలక్ష్మి, రాజు, శ్రీనివాస్,మల్లయ్య, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో మొక్కలు నాటిన డాక్టర్లు, వాకర్స్





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్లు పేర్ల ఆదిశంకర్ రావు శోభాదేవి పేర్కొన్నారు ఈ సందర్భంగా మొక్కలు నాటారు, అదేవిధంగా పెవిలియన్ గ్రౌండ్ లో చెత్తను తొలగించేందుకు చిన్న ట్రాలీని అందజేశారు. వాటిని సంరక్షించాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులకు పిలుపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే చర్యలు అవసరమన్నారు. ప్రతి ఇంటా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు రామనాథం, ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, సభ్యులువిజయ్, వెంకట్, కృష్ణారావు, దామోదర్ రెడ్డి, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ప్రధాని కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, రమ శేఖర్ డాక్టర్ రాంబాబు, చంద్రశేఖర్, నరసింహారావు, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుపడాలి

**టీఏసీ సమావేశంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ తన సేవలను మరింత వేగవంతం చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం అంతరాయం లేని సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ భవన్‌లో ఏర్పాటు చేసిన టెలికాం అడ్వైజరీ కమిటీ (టిఏసి) సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆయన సమీక్షించారు.

**సేవల్లో నాణ్యత పెరగాలి..**

ఈ సందర్భంగా మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా బీఎస్ఎన్ఎల్ సాంకేతికతను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రభుత్వ రంగ సంస్థగా సామాన్యులకు భరోసానిచ్చే సేవలను అందించడం మన బాధ్యత. బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరించడంతో పాటు, వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని సూచించారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యం**

టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుల నుంచి పలు సూచనలను స్వీకరించాక సిగ్నల్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన కొత్త టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెట్‌వర్క్ విస్తరణలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు తన సహకారం



ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

**సంస్థ బలోపేతం అందరి బాధ్యత**

బీఎస్ఎన్ఎల్ పునరుజ్జీవనానికి అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి కస్టమర్ల నమ్మకాన్ని గెలవాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యంత తక్కువ ధరలో నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం కావాలని వారు పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ యాసా వెంకటేశ్వర్లు ఇమామ్ బాయ్ సత్యనారాయణ రెడ్డి రంజిత్ నాయక్ కనకరాజు మచ్చా రామారావు రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్క నాటుదాం... భవిష్యత్తు తరాలకు ఊపిరి పోదాం..!



**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు**

**బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి**

**చౌటుప్పల్,జూన్ 5, క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు ఊపిరి పోద్దామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. భారత ప్రధాని 12 సంవత్సరాల సుపరిపాలన - విశ్వాసం - అభివృద్ధి ప్రజా సంక్షేమంలో భాగంగా చౌటుప్పల మున్సిపల్ లో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమంను బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ కాలి స్థలాలలో వ్యవసాయ భూములలో అమ్మ పేరుపై ఒక మొక్కను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ 18 వ వార్డులో మొక్కలు నాటారు. నరేంద్ర మోడీ ఈ దేశంలో ప్రజల చేత ఎన్నుకోబడి అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగిన వ్యక్తిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అట్టడుగున ఉన్న వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో అనేక దేశాలు సంక్లిష్ట పరిస్థితులలో ఉన్న, భారతదేశం మాత్రం సుభిక్షంగా ప్రశాంతంగా ఉన్నదంటే నరేంద్ర మోడీ ఉన్నారన్న ధీమా భారత ప్రజలు మర్చిపోవద్దన్నారు. మోడీ తీసుకున్న నిర్ణయానికి మద్దతు పలుకుతూ వారి 12 సంవత్సరాల సుపరిపాలనకు మద్దతుగా ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో యువత పాల్గొనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,2 వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, 18 వ వార్డు బుడ్డ సురేష్, జిల్లా నాయకులు రమణ గోని శంకరయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, మున్సిపల్ కన్వీనర్ కడారి ఐలయ్య యాదవ్,రూరల్ కన్వీనర్ యాస అశోక్ రెడ్డి,దిండు భాస్కర్, ఊడుగు వెంకటేశం గౌడ్,పబ్బు వంశీ,వంగాల రమాకాంత్,గుర్రం రవీందర్, వరగంటి భాను, బొల్లమోని శ్రీశైలం ,పర్ని శేఖర్ రెడ్డి, కానుగు కొండల్, కానుగు శేఖర్, ఉష్కాగుల నాగరాజు, కాసోజు కనకాచారి,కాసోజు గోపి, తేలుకుంట్ల శ్రీధర్,గౌతమ్, సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్ష కార్యదర్శులు, 18 వ వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాధ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

# మలేషియా లో కేటీఆర్ కు స్వాగతం పలికిన

**తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్**

**ఉమ్మడి నల్గొండ, జూన్ 05(క్రైమ్ మిర్రర్):** మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6న కౌలాలంపూర్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో కలిసి మలేషియా కౌలాలంపూర్ కి చేరుకున్న కేటీర్ కి స్వాగతం పలికిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ , ఎన్నైటిఏ అధ్యక్షుడు ఎస్.తిరుపతి , మహిళా అధ్యక్షులు కిరణ్మయి , బిఆర్ఎస్ మలేషియా అధ్యక్షులు మారుతి , ఎన్నైటిఏ,బిఆర్ఎస్ సభ్యులు మన్సూర్, సంతోష్, సందీప్, జ్యోతి, మౌనిక, సుప్రియ, శశి, శివ తదితరులు స్వాగతం పలికారు.





# ప్రాణవాయువును అందించే చెట్లను పెంచి మానవాళికి ఆరోగ్యాన్ని అందించండి: నరేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ప్రాణవాయువును అందించే చెట్లను పెంచి మానవాళికి ఆరోగ్యాన్ని అందించాలని శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుల్కాపూర్‌లోని కాళికా దేవి ఆలయం ప్రాంగణంలో శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్, జీఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామిడి, జామ, నారింజతో పాటు పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ సృష్టిలో నీరు, గాలి మనిషి జీవనాధారానికి అత్యంత ముఖ్యమైనవని అన్నారు. కోట్ల రూపాయల సంపద ఉన్నా కూడా స్వచ్ఛమైన గాలి, గ్లాసు నీరు లేకపోతే మనిషి జీవితం శూన్యమవుతుందని గుర్తుచేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం నేటి యువతీ యువకులు ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం జీఎంకె ఫౌండేషన్ అధ్యక్షుడు డా. మనికంఠ మాట్లాడుతూ ప్రతి మనిషి తన ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటాలని సూచించారు. దీంతో సమాజంలో ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్-2 కార్తిక్, రక్తదాన దాతలు తిమ్మా రెడ్డి, నర్సింహా రెడ్డి, అంజయ్య గౌడ్, పూజారి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి

**రామకృష్ణాపూర్, జూన్ 5(క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థకు చెందిన రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ రంగ ఆసుపత్రుల విభాగంలో ఈ ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హెల్త్ కేర్, క్లీన్లినెస్, ఎకో ఫ్రెండ్లీ విభాగాలలో కనబరిచిన చక్కటి పనితీరుకు గాను ఈ అవార్డును అందజేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, ప్లాస్టిక్ నియంత్రణ, పరిసరాల అభివృద్ధి వంటి పర్యావరణహిత చర్యలను పకడ్బందీగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ (అడ్మిన్) శ్రీ ఎం. మధు కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించడంలో అహర్నిశలు శ్రమించిన వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బందితో పాటు తోడ్పాటునందించిన ప్రతి అధికారికి, ఉద్యోగికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శవంతమైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యువ శౌర్య సేన ఆధ్వర్యంలో మొక్కల నాటకం

- యువ శౌర్య సేన వ్యవస్థాపకుడు ఒ అధ్యక్షుడు రవీందర్ లంటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత .
- ఉపాధ్యక్షుడు పి. గంగాధర్
- గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత.



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్‌పల్లి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యువ శౌర్య సేన ఆధ్వర్యంలో శంకర్‌పల్లిలోని సాయి దేవి సిమెంట్ ఒ బ్రిక్స్ ప్లాంట్‌లో మామిడి, సపోట తదితర పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యువ శౌర్య సేన వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు రవీందర్ లంటు పాల్గొన్నారు. ఆయన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీతగా గుర్తింపు పొందారు. అలాగే ఉపాధ్యక్షుడు పి. గంగాధర్ కూడా పాల్గొన్నారు. ఆయన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత. ఈ సందర్భంగా రవీందర్ లంటు మాట్లాడుతూ, 1972లో ఐక్యరాజ్యసమితి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి మరియు మానవాళికి విడదీయరాని బంధం ఉందని, కానీ అభివృద్ధి పేరుతో ప్రకృతిని అధికంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల అడవులు తగ్గిపోతున్నాయని, అనేక జీవజాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరగడం, భూతాపం కారణంగా భూమి వేడెక్కడం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కల నాటకంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రకృతిని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఉపాధ్యక్షుడు పి. గంగాధర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన బట్ట సంచులు (కాటన్ బ్యాగులు) ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువ శౌర్య సేన సభ్యులు, స్థానిక ప్రజలు మరియు ప్లాంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో (కోహెడ బ్రాంచ్) దేవేందర్ రెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య

- ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దేవేందర్ రెడ్డి
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న హయత్ నగర్ పోలీసులు



**ఎల్బీనగర్ జూన్ 5 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శ్రీ చైతన్య కళాశాల (కోహెడ బ్రాంచ్) లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న హనుమకొండ కు చెందిన కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి 17 సంవత్సరాలు అనే విద్యార్థి బెడ్ షీట్ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే హన్మకొండ కు చెందిన కోమటిరెడ్డి దేవేందర్ రెడ్డి తండ్రి జలపతి రెడ్డి శ్రీ చైతన్య కళాశాలలో గత సంవత్సరం ఎంపీసీ మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి మంచి నైపుణ్యాన్ని కనబరిచాడు. ఈనెల జూన్ రెండో తారీఖున ద్వితీయ సంవత్సరం చదవడం కోసం తన తండ్రి జలపతి రెడ్డితో కలిసి తిరిగి కళాశాలలో హాస్టల్లో చేరాడు. గురువారం రోజు సాయంత్రం కళాశాలలో స్టడీ అవర్ అయిపోయిన తర్వాత భోజన సమయానికి అందరూ కింద ఉండగా రాత్రి తొమ్మిది గంటల సమయంలో జలంధర్ రెడ్డి తో పాటు ఉండే ముగ్గురు విద్యార్థులు భోజనం చేసి పైకి వెళ్లి చూడగా జలంధర్ రెడ్డి బెడ్ షీట్ తో ఉరి వేసుకొని కనిపించడంతో వెంటనే కిందికి వచ్చి యాజమాన్యానికి చెప్పగా, వెంటనే జలంధర్ రెడ్డిని హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ కు తరలించారు. డాక్టర్ పరిశీలించి జలంధర్ రెడ్డి మరణించాడు అని నిర్ధారించారు. ఈ విషయమై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

# ఆడపిల్లలకు ఆత్మరక్షణ విద్యలు తప్పనిసరి: ఎస్సై శ్రీధర్



**రామకృష్ణాపూర్, జూన్ 5 (క్రైమ్ మిర్రర్):** కష్టపడి క్రీడల్లో రాణించే ప్రతిభావంతులైన క్రీడాకారులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్థానిక ఎస్సై శ్రీధర్ తెలిపారు. శుక్రవారం సింగరేణి స్టేడియం, పార్కులో కరాటే, ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను అభినందించి సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం అవసరమని, ముఖ్యంగా ఆడపిల్లలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో సెల్ఫ్ డిఫెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న కరాటే మాస్టర్ జుల శ్రీనివాస్‌ను ఎస్సై శ్రీధర్ అభినందించారు.

# టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**ఇంచార్జ్ డిపిఆర్ఓ కు జర్నలిస్టుల బృందం వినతి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శు క్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయుబ్ ఖాన్ ను టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి డెస్క్ ఎలక్ట్రానిక్ మీడియా కేబుల్ శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్ నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు పానకాలరావు రేపాక యాదగిరి పులి శ్రీను ప్రభాకర్ రెడ్డి వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి సహాయ మూల జీవన్ రెడ్డి మురళి ఇసంపల్లి వెంకటేశ్వర్లు అప్పారావు ఉల్లోజు రమేష్ నల్లమోతు శ్రీనివాస్ సంతోష్ యాదగిరి నాగశేఖర్ రవీందర్ పెంటి వెంకటేశ్వర్లు ఉత్కంఠం శ్రీనివాస్ పాశం వెంకటేశ్వర్లు కళ్యాణ్ సాయి లింగయ్య గౌరీ శంకర్ రాంబాబు శ్రీనివాస్ సీతారాములు సంజీవరెడ్డి నరసయ్య రామ్ ఎస్ వి రెడ్డి రవి నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్క ఉపాధ్యాయుడి పిలుపు, ఊరు ఊరంతా ఒకటైంది!'




**మూతపడిన బడికి మళ్ళీ ప్రాణం పోసిన తిరుమలాపూర్ గ్రామస్తులు!**

**?జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఒకప్పుడు పిల్లలు లేక మూతపడిన ప్రభుత్వ పాఠశాల, నేడు గ్రామస్తుల సమష్టి కృషి మరియు దాతల సహకారంతో సరికొత్త ఉత్సాహంతో పునఃప్రారంభానికి సిద్ధమైంది. ఈ స్ఫూర్తిదాయక ఘట్టం స్థానికులలో హర్షాతిరేకాలను నింపుతోంది.

**ఉపాధ్యాయుడి కృషికి ప్రతిఫలం:**

పాఠశాల పునఃప్రారంభం కోసం ఉపాధ్యాయుడు కోసుకుల శ్రీనివాస్ గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, విద్య ఆవశ్యకతను వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆయన పిలుపునకు స్పందించి, 30 మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపేందుకు ముందుకు రావడం విశేషం.

**అధికారుల ప్రశంస:**

ఈ కార్యక్రమానికి హాజరైన మండల ఎంఈఓ (వీజూ) చెరుకు రాజన్న గారు మాట్లాడుతూ, శ్రీనివాస్ గారి అంకితభావాన్ని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కంకణం కట్టుకున్న ఉపాధ్యాయుడిని, వారికి సహకరిస్తున్న గ్రామస్తులను ఆయన అభినందించారు.

**సర్పంచ్, ఉప సర్పంచ్ దాతృత్వం:**

పాఠశాల దూరంగా ఉండటం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యను గుర్తించి, సర్పంచ్ కాశ అంజలి (ప్రతినిధిగా భర్త హాజరయ్యారు) మరియు ఉప సర్పంచ్ మస్కం అంజి గారు గొప్ప ఔదార్యాన్ని చాటుకున్నారు. తమ సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పిస్తామని, విద్యార్థుల ప్రయాణ భారాన్ని తామే భరిస్తామని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

**అభివృద్ధి బాటలో గ్రామస్తులు:**

“నేను చదువుకున్న బడి, మళ్ళీ పూర్వవైభవం పొందాలి” అని రైతు చిత్తారి రాజ మల్లయ్య గారు తన వంతు ఆర్థిక సహకారాన్ని ప్రకటించారు. వీరితో పాటు మరికొందరు గ్రామస్తులు కూడా ముందుకు రావడంతో, ఈ పాఠశాల ఇప్పుడు అందరికీ ఒక ఆదర్శంగా మారింది.

**గ్రామస్తుల ఆనందం:**

తిరుమలాపూర్ గ్రామ ప్రజలు ఈ మార్పుపై ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల మళ్ళీ కళకళలాడుతుండటం చూస్తుంటే, గ్రామం విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.”ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం.. మన పిల్లల భవిష్యత్తును వెలిగిద్దాం”



# పేద ఒంటరి మహిళలకు చేయూత

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డు లో ఉన్న పేద ఒంటరి మహిళ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త, సేవా తత్పరుడు, ఆమనగల్లు కౌన్సిలర్ పాపిశెట్టి రాము శుక్రవారం సాయంత్రం కల్వకుర్తికి వచ్చి పేద ఒంటరి మహిళ పద్మను కలిసి వివరాలు సేకరించారు. అనంతరం తన వంతు సహాయంగా రూ. 10వేలు అందజేసి తన సేవానిరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకుడు దాచేపల్లి శ్రీనివాస్, చిగుల్లపల్లి శ్రీధర్, ఆకారపు శివ, పోల నరేష్, పాండు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ముద్దు ప్రైవేటు వద్దు

**డయేరియా పై అవగాహన కార్యక్రమము...!**

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** వాణి నగర్,వంజరివాడ1 అంగన్వాడి కేంద్రాలలో చిలుకవాడ అంగన్వాడీ కేంద్రాలల కేంద్రాలలో బైరేని భాగ్య పురుషోత్తం వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన సూపర్వైజర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగినది ముఖ్యంగా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వవలెనని ఆరు నెలలు దాటిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము ఇంటిలో తయారు చేసినది బియ్యము పప్పులు వేయించి తయారు చేసుకొని పిల్లలకు దానిలో నెయ్యి గాని నూనె గాని వేసి ఉడికించి పిల్లలకు ఇంటిలో తినిపించవలెనని దానిలో ఉండే పోషక విలువల గురించి తల్లులకు అవగాహన కలిగించి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది పిల్లల యొక్క బరువులు ఎత్తులు గర్భిణీ స్త్రీల బరువులు ఎత్తులు తీసి వాళ్ల యొక్క పెరుగుదల పర్యవేక్షణ గూర్చి తల్లులకు అవగాహన కలిగించినది ఎండలు బాగా ఉన్నందున పిల్లలను ఎండలో తిరగకుండా చూసుకొనవలెనని మరియు డయేరియా రాకుండా ఇంటి లోపల తగు జాగ్రత్తలు తీసుకొనవలెనని తల్లులకు అవగాహన కలిగించనైనది ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ మమత వార్డు కౌన్సిలర్ బైరేని భాగ్య పురుషోత్తం అంగన్వాడీ టీచర్స్ జ్యోతి అస్కరి తల్లులు పిల్లలు ఆశా వర్కర్ వాణి ,వసంత పాల్గొనడం జరిగినది.



## సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ కుమునుగోడుశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిఆహ్వానించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ, సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో 07-06-2026 రోజున ఉదయం 9.00 గంటలకు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ కు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

## కృష్ణానది నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపాలని రైతుల అభ్యర్థన..

### రైతుల అభ్యర్థనను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

### జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ డి.సి.3 నుండి వెసులుబాటు

### కాలువ తీసేందుకు రైతులు సహకరించాలి... డీఈ

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండలం గుండ్ల పహాడ్ చెరువును కృష్ణ నీళ్లతో నింపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల అభ్యర్థన మేరకు శుక్రవారం డిఈ నవికాంత్ ఇరిగేషన్ అధికారులతో కలిసి రైతుల అభ్యర్థనను పరిశీలించారు. జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా అలింగాపురం డి.సి.3 నుండి గుండ్ల పహాడ్ చెరువుకు నీళ్లు అందించవచ్చుని,కానీ కాలువ తీసేందుకు రైతులు సహకరించాలని అన్నారు. అనంతరం పాలకీడు మండలం మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్,గుండ్ల పహాడ్ ఉప సర్పంచ్ ఎండి వాజిద్, మాట్లాడుతూ జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణ నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపితే ఐదు గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు నీళ్లు ఉపయోగపడడమే కాకుండా గ్రౌండ్ వాటర్ పెరిగి గ్రామాల్లో ఉన్న బోర్లకు నీళ్లు అందుతాయని దీంతో తాగునీటి సమస్య కూడా తీరుతుందని ఇరిగేషన్ అధికారులకు వివరించారు. తక్షణమే రైతుల అభ్యర్థన మేరకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అవసరమైతే త్వరగా పనులు ప్రారంభించేందుకు రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలుస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండలం పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాబు,మాలమంటి సత్యనారాయణ,జల నాగయ్య,అమరారపు ఇశ్రాయేలు ,మౌలానా,షేక్ ఇస్మాయిల్, చోటేమియా,తదితర రైతులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా " ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమం

### మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.



**ఎల్బీనగర్ జూన్ 5, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పెద్ద చెరువులో మరయు పక్కనున్న స్మశాన వాటికలో మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ఏక్. పేడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ మరయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితోపాటు కలసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ స్తానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు హరిత భారతాన్ని అందించేందుకు మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం పెద్ద చెరువు ప్రాంగణం ఆనుకొని ఉన్న స్మశాన వాటికలో కూడా వివిధ పూల మొక్కలను, ఆయుర్వేదానికి సంబంధించిన మొక్కలను మరియు ఇతర మొక్కలను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి నాటినారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల విజయోత్సవాల జిల్లా కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, కన్వీనర్లు మోరిశెట్టి సంతోష్, బుచ్చిరెడ్డి విష్ణువర్ధన్, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లు మంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు నందికొండ గీతారెడ్డి,నరేష్ యాదవ్,ఎడ్ల.అమ్రేష్ ముదిరాజ్,కేశిరెడ్డి పద్మారెడ్డి,పోరెడ్డి కవితా రెడ్డి,నాగి రెడ్డి, దామోదర్ గౌడ్,సాయిరామ్ గౌడ్ మరయు సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు,యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యం: రంగదామునిపల్లిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.

**గ్రామసభ మరియు అవగాహన:**

ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ జెల్ల అఖిల అనిల్, పంచాయతీ సెక్రటరీ బి. శ్రవంతి రాథోడ్" తో పాటు స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.

**మొక్కల పెంపకం - పవిత్రమైన సంప్రదాయం:**

పర్యావరణ దినోత్సవంలో భాగంగా గ్రామస్తులు మొక్కలు నాటడానికి సిద్ధం చేసిన గుంతల చుట్టూ సాంప్రదాయ పద్ధతిలో ముగ్గులు వేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎంతో భక్తిభావంతో మొక్కలు నాటడానికి ముందుగా ఈ



ముగ్గులను తీర్చిదిద్దడం విశేషం.

**ప్రజల భాగస్వామ్యం:**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు, గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు తమవంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని కాపాడటం అంటే మన భవిష్యత్ తరాలను కాపాడుకోవడమేనని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.

## వలిగొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ ని శుక్రవారం వార్షిక తనిఖీలో బాగంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తునా సిబ్బంది యొక్క యూనీఫాం దరించే విదానం మరియు వారి యొక్క వ్యక్తి గత సామగ్రి ఉండే పెట్టెను తనిఖీ చేసిన యెడల పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాన్నిసందర్శించారు.పోలీస్ స్టేషన్ లోపల జనరల్ డైరీ పరిశీలించిన తర్వాత హెల్ప్ డెస్క్ విదులు అడిగితెలుసుకున్నారు.సెక్షన్ ఇన్చార్జి వద్ద గల జనరల్ డైరీ ని తనిఖీ చేసి వారి యొక్క విధులను గురించి విచారించారు,కోర్టు రికార్డు గది తనిఖీ చేసి ఎవిడెన్స్ ప్రాపర్టీ ని ఆర్డర్ లో పెట్టుకోవాలి అని ఆదేశించారు.ఈ పెట్టి,పిటిషన్ పెండింగ్,రెజిస్టర్డ్ పిటిషన్ లను ఎప్పటికీఅప్పుడు సంబందిత రికార్డు






లలోపొందుపరచాలని ఆదేశించారు.సిసిటిఎన్ఎస్ సిఐఎస్సార్ పోర్టల్ ల పనితీరును పరిశీలించారు,సైబర్ నేరాల వివరాల యొక్క పాత కేసుల వివరాలను కంప్యూటరులో తనిఖీ చేశారు,లాక్ అప్ రూమ్ తనిఖీ చేసి వాటిలో గల సీసీటీవీల పనితీరు అడిగితెలుసుకున్నారు.రౌడీ షీటర్ ల యొక్క రికార్డు లను పరిశీలించి వారి యొక్క ప్రవర్తనల గురించి అడిగి తెలుసుకున్నారు,పోలీస్ స్టేషన్ బయట గల రికవరీ వాహనాల ను పరిశీలించి వాటికి సంబందించిన క్రైమ్ నెంబర్ ని వాటిపైన వేసి వాటి యొక్క నేరాల నెంబర్ ఆధారంగా ఆర్డర్ లో పెట్టాలి అని ఆదేశించారు.ఈ ఇన్స్పెక్షన్ జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ డిఎస్పి మధుసూదన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్హెచ్ఓ యుగేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.